# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :65 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 01-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఓ వైపు ఉక్కపోత.. తీవ్ర వడగాలులు

హైదరాబాద్,ఎండలు మండిపోతున్నాయి. ఓ వైపు ఉక్కపోత, మరోవైపు తీవ్ర వడగాలులు ప్రజలకు ఊపిరాడకుండా చేస్తున్నాయి. ఎర్రటి ఎండలో బయటికెళ్తే.. దాదాపు మృత్యువును దగ్గరగా చూసినంత పనవుతుంది. కళ్లు బైర్లు కమ్మి.. దిమ్మ తిరిగిపోతుంది. తాజాగా తెలంగాణలో వడదెబ్బకు ఇద్దరు మృతి చెందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరు మరణించారు. కొమురం భీం జిల్లాలో ఒకరు, మంచిర్యాల జిల్లాలో మరొకరు మృత్యువాత పడ్డారు. కొమురం భీం జిల్లా, కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారమ్ 2 లో గుర్తుతెలియని వృద్ధుడు వడదెబ్బకు మరణించాడు. అలాగే మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని వినాయక్ నగర్ కు చెందిన మేడిశెట్టి మహేశ్ మరణించాడు. కాగా.. గత శుక్రవారం వేములవాడ లోని అచ్చన్నపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న బీహార్ కు చెందిన శంకర్ సదా వడదెబ్బ తగిలి చనిపోయాడు. నల్గొండ జిల్లాలో ప్రైవేట్ టీచర్ మృతి చెందింది.వడదెబ్బకు జనాలు పిట్టల్లా రాలిపోతుండటంతో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది వాతావరణశాఖ.

## తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల.. బాలికలదే పైచేయి



హైదరాబాద్ : తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణ'త, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణ'త సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతం పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగింది. వీటికి 5,08, 385 మంది విద్యార్థులు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పడి పలితాల కోసం నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే వెబ్‌సైట్‌లలోనూ అందుబాటులో ఉంటాయి.

**పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం.. 98.71 శాతం ఉత్తీర్ణత నమోదు**

హైదరాబాద్ : తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. 98.71 శాతం ఉత్తీర్ణ'త నమోదు చేశారు గురుకుల విద్యార్థులు. టీఎస్ రెసిడెన్షియాల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియాల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియాల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియాల్, మైనార్టీ రెసిడెన్షియాల్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలలు రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణత సాధించడం కంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లా పరిషత్, గవర్నమెంట్, ఏయిడెడ్ పాఠశాలలు రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణతా శాతం 91.31 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించాయి. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతం పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాసైన వారిలో 8,883 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు.

**జూన్ 3 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు.. మే 16 లోగా ఫీజు చెల్లించాలి..**

హైదరాబాద్ : రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 91.31 శాత్తం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అయితే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులకు సంబంధించిన పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65. 10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణ'త, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణ'త సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది.

## కర్ణాటకకు 3400 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ సాయం...

న్యూఢిల్లీ: కరువు పీడిత కర్ణాటకకు 3,400 కోట్ల రూపాయలు విడుదల చేశామని కేంద్ర ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. కరువు నిర్వహణ చర్యల కోసం రాష్ట్రానికి జాతీయ విపత్తుల నిధి నుంచి ఆర్థిక సహాయం అందించేలా కేంద్రాన్ని నిర్దేశించాలని కోరుతూ కర్ణాటకల ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం మంగళవారం విచారించింది. ఈ సందర్భంగా కొంత మొత్తాన్ని ఇప్పటికే విడుదల చేశారా? అని ధర్మాసనం కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంటరమణిని ప్రశ్నించగా.. ఆయన.. దాదాపు 3,400 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. 3,400 కోట్లు విడుదల చేశారని, కానీ.. రాష్ట్రం 18వేల కోట్లు విడుదల చేయాలని కోరిందని తెలిపారు. మంత్రుల బృందం జరిపిన పరిశీలన జరిపి, మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక పంపిందని చెప్పారు. ప్రభుత్వ పిటిషన్‌తో జత చేసిన పత్రాలను ప్రస్తావిస్తూ.. కేంద్రం విధానానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి ఉన్నదని పేర్కొన్నారు. కరువుతో తీవ్రంగా ప్రభావితమైన కుటుంబాలకు జీవిక అందించేందుకు 12,577 కోట్లు అవసరమని తెలిపారు. కానీ.. ఎన్డీఆర్ఎఫ్ చట్టంలో భాగంగా ఉన్న ఈ అంశాన్ని కనీసం పట్టించుకోలేదని



అన్నారు. తాము కేంద్రానికి పంపిన నివేదికను కోర్టు ముందు ఉంచాల్సింది కోరాలని, దాని ఆధారంగా ఏ నిర్ణయం తీసుకున్నా తమకు అభ్యంతరం లేదని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే.. మంత్రుల బృందం సిఫారసులను మంత్రివర్గం ఉపసంఘం పరిగణనలోకి తీసుకున్నదని అటార్నీ జనరల్ వెంకటరమణి తెలిపారు. మంత్రుల బృందం సిఫారసుల గురించి వాకబు చేసిన ధర్మాసనం.. వాటిని తమ ముందు ఉంచాలని కోరింది. అందుకు అటార్నీ జనరల్ అంగీకరించారు. దీంతో ఈ అంశాన్ని మే 6వ తేదీకి వాయిదా వేసింది.

## ముస్లిం రిజర్వేషన్ వివాదం : బీజేపీ చెలగాటం వెనక ..?



న్యూఢిల్లీ,ఈసారి ఎన్నికల్లో భావోద్వేగమైన అంశాలు అయితే ఏవీ లేవు. రామమందిరం పూర్తి చేసిన బీజేపీకి హిందూత్వ నినాదం కలసి వస్తుందని అంచనా వేసుకుంది. కానీ అది సరిపోవడం లేదు అని గ్రహించింది. ఇవన్నీ ఇలా ఉంటే సడెన్ గా బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల నినాదం ఎత్తుకుంది. మత పరమైన రిజర్వేషన్లు దేశానికి మంచిది కాదు వాటిని ఎత్తి వేస్తామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు. అలాగే తాము అధికారంలోకి మరోసారి వస్తే కనుక కీలక అంశాలలో నిర్ణయం తీసుకుంటామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అయితే కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారు. మత పరమైన రిజర్వేషన్లు ఇవ్వడం కోసం మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ చూస్తోంది అన్నారు. దాని ఫలితాలూ పర్యవసానాలు ఏవీ చూసుకోకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 27 శాతం ఉండే ఓబీసీ రిజర్వేషన్లలో కూడా చీలిక తెచ్చి ముస్లింలకు ఇవ్వాలని చూసిందని అన్నారు. ఉమ్మడి ఏపీలో తెచ్చిన ముస్లిం రిజర్వేషన్లను హైకోర్టు కొట్టేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ మీదట సుప్రీం కోర్టులో సైతం పరిష్కారం దొరకలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మరో మాట అన్నారు. ఒక ముఖ్యమైన వర్గం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూంటే మతపరమైన రిజర్వేషన్లు ఎలా ఇస్తారని. ఈ విధంగా గుర్తు చేయడం ద్వారా ఆయన బీసీలూ ఓబీసీల మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు అదే విధంగా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం ద్వారా హిందూత్వకు మరింత ఊతం ఇవ్వాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ని కార్నర్ చేయడానికి కూడా బీజేపీ పెద్దలు మోడీ ప్రయత్నం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా దేశంలో ఇదే అంశం మీద చర్చ సాగుతోంది. ఇది సున్నితమైన అంశం. పైగా దేశ జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలను ఓబీసీలను బీజేపీ ఈ విధంగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అదే విధంగా మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకం అని కూడా అంటోంది. ఈ రోజున దేశంలో యాభై శాతం మించి రిజర్వేషన్లు ఉండరాదు అన్నది సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు. అందులో నాలుగు శాతం ముస్లిం సామాజికి ఇస్తున్నారు అని దానిని రద్దు చేస్తామని బీజేపీ అంటోంది. అలా రద్దు చేసిన దానిని బీసీలకు ఇవ్వాలని ఆ పార్టీ చూస్తోంది. ఇక్కడ ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీసీ మంత్రంతో పాటు హిందూత్వ వ్యూహం అనుసరిస్తోంది. బీజేపీ వరకూ ఇది బాగానే ఉన్నా ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న ఇతర పార్టీలకు చెలగాటంగానే ఉంది అని అంటున్నారు. ఏపీ వరకూ చూస్తే తెలుగుదేశం దీనికి జవాబు చెప్పుకోలేక నలిగిపోతోంది. ముస్లిం రిజర్వేషన్లు రద్దుకు వ్యతిరేకమని గట్టిగా చెప్పలేకపోతోంది. వారి ప్రయోజనాలను కాపాడుతామని అంటున్నా ఎలా కాపాడుతారు అన్న దానికి జవాబు లేదని అంటున్నారు. బీజేపీ జాతీయ పార్టీ ఒకసారి దేశ స్థాయిలో నిర్ణయం తీసుకుంటే అన్ని రాష్ట్రాలకు వరిస్తుంది. రాజ్యాంగం ప్రకారం ఇలా చేస్తున్నామని కూడా చెబుతోంది. అపుడు టీడీపీ చేయాల్సిన పని బీజేపీకి మిగిలిన పార్టీల మాదిరిగా వ్యతిరేకించడమే. కానీ బీజేపీతో పొత్తుల ఉన్న టీడీపీకి అది సాధ్యపడదు. మరో వైపు వైసీపీ ఇదే విషయం మీద టీడీపీని ఎండగడుతోంది. ఏది ఏమైనా బీజేపీకి చెలగాటంగా ఉంది. పొత్తు పార్టీలకు ప్రాణ సంకటం ఈ సున్నితమైన అంశాలు మారాయని అంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్‌ల ఘట్టం..

హైదరాబాద్, తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌ల ఘట్టం ముగిసింది. రెండు రాష్ట్రాల్లో అభ్యర్థుల నామినేషన్‌ల దాఖలు, అధికారుల స్క్రూటినీ, నామినేషన్‌ల ఉ ససంహరణలు అన్నీ ముగిశాయి. తిరస్కరించిన నామినేషన్‌లు, ఉ పసంహరించుకున్న నామినేషన్‌లు పోను ఎన్నికల బరిలో మిగిలిన అభ్యర్థుల జాబితాలను కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. దేశవ్యాప్తంగా 7 విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి.

నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా తెలంగాణ, ఏపీ లోక్‌సభ ఎన్నికలతోపాటు.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలోనే ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలైంది. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు స్వీకరించారు. ఏప్రిల్ 29తో నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. దాంతో బరిలో మిగిలిన అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. మే 13న నాలుగో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకుగాను 893 మంది అభ్యర్థులు 1488 సెట్ల నామినేషన్‌లు దాఖలు చేశారు. అధికారుల స్క్రూటినీ అనంతరం 625 నామినేషన్‌లు మాత్రమే ఆమోదం పొందాయి. మరో 100 మంది నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో 525 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఏపీలోని 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రస్తుతం 503 మంది బరిలో నిలిచారు. నంద్యాల



పార్లమెంటుకు అత్యధికంగా 36 నామినేషన్లు, రాజమండ్రి పార్లమెంట్ స్థానానికి అత్యల్పంగా 12 నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇక ఏపీలోని 175 అసెంబ్లీ స్థానాలకు 4,210 నామినేషన్లు దాఖలు కాగా.. చివరికి 2,705 మంది బరిలో నిలిచారు. వారిలో తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి అత్యధికంగా 48 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, చోడవరం అసెంబ్లీ స్థానం నుంచి అత్యల్పంగా ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. జూన్ 4న ఈ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

## కేజ్రీవాల్ వ్యవహారంపై ఢిల్లీ హైకోర్టు ప్రశ్నలు

న్యూఢిల్లీ: మద్యం స్కామ్ కేసులో అరెస్టు అయి జైలుకు వెళ్లినా సిఎంగా కొనసాగడం కేజ్రీవాల్ వ్యక్తిగతం కావచ్చు. అయితే మరి వేలాది మంది ఢిల్లీ ప్రభుత్వం బడుల విద్యార్థుల పుస్తకాలు, డ్రెస్సులు, ఏకంగా వారి విద్యా హక్కు సంగతి ఏమిటి? అని ఢిల్లీ హైకోర్టు సోమవారం ప్రశ్నించింది. ఆయన పదవిలో ఉంటూ జైలులో గడపాల్సి రావడం వల్ల విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతింటాయా? వారి చదువుకునే ప్రాథమిక హక్కు విచ్ఛిన్నం కావాల్సిందేనా అని హైకోర్టు నిలదీసింది. కేజ్రీవాల్ జైలులో ఉండటం వల్ల విద్యార్థుల అంద పుస్తకాలు, డ్రస్సుల విషయంలో తామేమీ నిర్ణయం తీసుకోలేకపోతున్నామని ఢిల్లీ ఆద్మీపార్టీ ప్రభుత్వ అధికార ప్రభుత్వ వాదనపై యాక్టింగ్ చీఫ్ జస్టిస్ మన్మోహన్ , జస్టిస్ మన్మీత్ పీఎస్ అరోరాతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఢిల్లీ మున్సిపల్ 'ఎంసిడి) స్కూళ్లలోని విద్యార్థుల సంకట స్థితి ఎందుకు అని చురకలు పెట్టింది. ఆయన సిఎంగా ఉండనివ్వండి, తాము స్పందించలేదని, పిల్లలకు అవసరమైన వాటి గురించి మీకు సరైన స్పందన రావాలని అన్నారు. సిఎం పదవి కేవలం లాంఛనప్రాయం కాదని, కేవలం దేశ రాజధాని ఢిల్లీ ఒక్కటే కాదు, ఏ రాష్ట్రం సిఎం అయినా తన కార్యాలయం ద్వారా ప్రజా సమస్యలపై స్పందించాలి. అధికారులను అప్రమత్తం చేయడం అవసరం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించవచ్చు లేదా తక్షణ రీతిలో ప్రభుత్వం నుంచి సాయం అందడం కానివ్వండి , ప్రజల సాధకబాధకాలను పట్టించుకోవల్సి ఉంటుంది, మరి ఢిల్లీ సిఎం విషయంలో ఏమి జరుగుతోంది? ప్రజల సమస్యలు ఆయన జైలుకు వెళ్లడం వల్ల ఏ దుర్గతిలో ఉందనేది ధర్మాసనం కీలకం. కీలక స్థానాల్లో ఉండే వారు ఖచ్చితంగా ఎల్లవేళలా ఎటువంటి విషయాలలో అయినా స్పందించేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. మరి ఇక్కడ అది వీలవుతోందా అని తెలియజేసింది కీలక వ్యాఖ్యలు. 'ప్రధాన బాధ్యతలో ఉండే వారు ఎక్కువ కాలం అందుబాటులో ఉండటం లేదా, విధులకు ప్రత్యక్షంగా హాజరుకాకపోవడం, ప్రకటన సందిగ్ధత నెలకొనడం వల్ల జాతీయ, ప్రజా ప్రయోజనాల ప్రస్తావనకు వస్తాయి. పైగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కీలక నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని చెప్పడం దారుణం. అని ధర్మాసనం నిరూపించాల్సి




ఉంటుంది. ఢిల్లీ ఎంసిడి బడులవిద్యార్థులకు పుస్తకాలు అందడం లేదని, పేద విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడుతుందని న్యాయవాది అశోక్ అగర్వాల్ స్వచ్ఛంద సేవాసంస్థ సోషల్ జురిస్ట్ కోర్టులో పిటిషన్ వేశారు. ఢిల్లీ సిఎంగా కేజ్రీవాల్ కొనసాగుతున్న విషయంపై కీలక రూలింగ్ ఉంటుందని శనివారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విధంగానే సోమవారం విచారణ జరిగింది.

## ఈ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పోటీ డౌటే..



న్యూఢిల్లీ,ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలీ (రాయ్‌బరేలి) లోక్‌సభ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు పోటీ చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అమేథి నుంచి రాహుల్ గాంధీ (రాహుల్ గాంధీ), రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా (ప్రియాంక గాంధీ) పోటీ చేస్తారంటూ జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం లేదని కాంగ్రెస్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మాత్రమే పాల్గొనాలని కాంగ్రెస్ నాయకురాలు నిర్ణయించుకున్నట్లు తెలిపాయి. రాహుల్ మాత్రం అమేథి (అమేథి ) లేదా రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసే అవకాశం ఉంది.. ఈ అంశంపై 24 గంటల్లో తుది నిర్ణయం వెలువడింది. మరోవైపు అమేథి నుంచి పోటీకి ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్‌కు పట్టున్న రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ పార్లమెంట్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. 2004 నుంచి 2019 వరకు సోనియానే గెలుపొందారు. ఐటీవల సోనియా రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో రాయ్‌బరేలీ నుంచి సోనియా కూతురు ప్రియాంక బరిలోకి దిగి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇక అమేథి గాంధీ కుటుంబానికి కంచుకోట అన్న విషయం తెలిసిందే. గతంలో ఈ స్థానం నుంచి సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ (రాహుల్ గాంధీ)లు ప్రాతినిథ్యం వహించారు. అయితే, 2019లో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో అమేథితోపాటు పోటీ చేసిన వయనాడ్‌లో మాత్రం రాహుల్ గెలుపొందారు. ఇక ఈ ఎన్నికల్లో కూడా రాహుల్ వయనాడ్ నుంచి పోటీకి దిగారు. ఈ స్థానిక ఇప్పటికే ఎన్నికలు కూడా జరిగాయి. ఇక వయనాడ్‌తోపాటు అమేథి లేదా రాయ్‌బరేలి నుంచి రాహుల్ పోటీ చేసే అవకాశం ఉంది. మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లు సమర్పించేందుకు మే 3 చివరి తేదీ.

### ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్

హైదరాబాద్ : ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసీ మరో శుభవార్త చెప్పింది. తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవులు రావడంతో మరో బంపర్ ఆఫర్ కు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు హైదరాబాద్–విజయవాడ రూట్లో ప్రయాణించే వారి కోసం ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సును అందుబాటులోకి తీసుకొచ్చినట్లుగా టీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. అదేవిధంగా బస్సుల్లో ముందస్తుగా రిజర్వేషన్ చేసుకునే వారికి 10శాతం డిస్కౌంట్ ను సంస్థ కల్పించింది. ఆ రాయితీ రిటర్న్ జర్నీకి కూడా వర్తిస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

### కెన్యాలో ఘోర ప్రమాదం..

రిఫ్ట్‌వ్యాలీ, కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ డ్యామ్ కూలడంతో సుమారు 42 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఆఫ్రికా దేశమైన కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి కారణంగా అక్కడ ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన డ్యామ్ లు, నదులు నిండి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని డ్యామ్ లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తాజాగా పశ్చిమ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ లోని కిజాబె డ్యామ్ నీటి ఉ ద్ధృతి ఎక్కువ అవ్వడంతో కొట్టుకుపోయింది. దీంతో అందులోని నీరంతా ఒక్కసారిగా దిగువ గ్రామాల్లోని పోటెత్తింది. ఒక్కసారిగా డ్యామ్ లోని నీరు పొంగుకు రావడంతో సుమారు 42 మంది నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించారు.

## సంపాదకీయం

బుధవారం 01-05-2024

# చిత్తశుద్ధి లేని బ్లింకెన్ పర్యటన

హాలీవుడ్ సినిమాల్లో అనకొండ మాదిరి చైనాను మింగివేయాలన్నంత కసి ఉంది.మాయ కొండచిలవల గురించి ఇతరులకంటే సృష్టించిన తమకే నిజానిజాలేమిటో తెలుసు గనుక అమెరికన్లు వాస్తవాలను మింగలేక కక్కలేక ఉన్నారు. బీజింగ్‌తో పూర్తి స్థాయి పోరుకు దిగితే కొన్ని అమెరికాలకు కోపం, లేకపోతే ఆగ్రహం.పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్రలో ఇలాంటి పరిస్థితి గతంలో లేదు. శ్వేతసౌధంలో గాడిద(డెమోక్రాట్లు)-ఏనుగు(రిపబ్లికన్లు) పార్టీ నేతలు ఎవరున్నా దారీ తెన్నూ తేల్చుకోలేని డోలాయమానంలో పడ్డారు. పర్యవసా నాలను ఊహించలేక డోనాల్డ్ ట్రంప్ 2018లో చైనాతో ప్రారంభించిన వాణిజ్య పోరును గెలవలేక, గౌరవప్రదంగా ముగించలేక అమెరికా పాలకవర్గం సతమతమౌతోంది. ఏం చేస్తారో చేసుకోండి అన్నట్లుగా చైనా తనపని తాను చేసుకుపోతున్నది. ఈ పూర్వరంగంలో శుక్రవారం వరకు జరిపే పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం నాడు చైనా గడ్డపై కాలుమోపాడు. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా తమ భవిష్యత్ గురించి చైనాలో ఉన్న అమెరికా కంపెనీలు ఆందోళన వెల్లడిస్తూ ఈ సందర్భంగా ఒక నివేదికను వెల్లడించాయి. చైనా మార్కెట్ ఆకర్షణ వారిని అక్కడే ఉండాలని కట్టిపడేస్తోంది. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లుగా జో బైడెన్-డోనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్నారు. కాపురం చేసే కళ కాళ్ల గోళ్లపుడే బయటపడిన సామెత మాదిరి తమ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తప్ప చైనాతో వివాద పరిష్కారానికి సిద్దంగా లేనట్లు బ్లింకెన్ పర్యటనకు ముందు అమెరికా చర్యలు తీసుకుంటున్నాయి.చైనా అమీతుమీ తేల్చుకునేందుకే ఉన్నాం అన్నట్లుగా కనిపించేందుకు రెండు ప్రధాన పార్టీలు చూస్తున్నట్లు న్యూయార్క్‌టైమ్స్ పత్రిక పేర్కొంది. రెండు దేశాల మధ్య ఉక్రెయిన్ వివాదం, మధ్య ప్రాచ్య ఉద్రిక్తతలు, తైవాన్, దక్షిణ చైనా సముద్ర అంశాలపై ఏకాభిప్రాయం లేదని ఎపి వార్తా సంస్థ వెల్లడించింది. వీటిలో ఏ ఒక్కదాని మీద రెండుదేశాల మధ్య సయోధ్య కుదిరే అవకాశమే లేదు.అమెరికా తప్పుడు అంచనాలు, వైఖరితో విభేదాలు మరింతగా పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లుగా అమెరికా తీరు ఉంది.తాజాగా చైనా సముద్ర రవాణా,నౌకా నిర్మాణ సంబంధిత అంశాలపై దర్యాప్తు జర పాలని నిర్ణయించింది.రష్యాకు ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. రష్యా పారిశ్రామిక పునాది పునర్నిర్మాణానికి, మిలిటరీ ఉత్పత్తులకు అవసరమైన చిప్స్ మొదలు క్షిపణులకు కావాల్సిన ఇంజన్లను చైనా సరఫరా చేస్తున్నదని అమెరికా ఆరోపిస్తున్నది. దక్షిణ చైనా సముద్ర వివాదం పేరుతో జపాన్, ఆస్ట్రేలియాను ఫిలిప్పీన్సుకు మద్దతుగా సమీకరించేందుకు పూనుకుంది. మానవ హక్కులపై తప్పుడు ప్రచారం, తైవాన్‌కు ఆయుధ సరఫరా సరేసరి. ఈ అమెరికా అమెరికాకు ఓటమే తప్ప విజయం కనుచూపు మేరలో కనిపించటం లేదు. స్వజనాన్ని, బయటివారినీ ఎంతకాలమో మభ్యపెట్టే అవకాశం కూడా కనిపించకపోవటంతో ఒత్తిడి, గారడీలకు నిద్రపోతోంది.చైనా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోనుందని అమెరికా, ఇతర పశ్చిమదేశాల మీడియా, ఆర్థికవేత్తలు చెప్పిన జోస్యం ఒక్కటి నిజమయ్యే దాఖలాలు లేవు. ఒకవైపు పతనం కానుందని చెబుతూనే తనకు ప్రధాన పోటీదారుగా ఉందని, చైనాను అదుపు చేయాలని అమెరికా అంటున్నది. కూలిపోయేదానితో జగడమెందుకు? ఒక వైపు తమను అణచివేయాలని చూస్తున్న అమెరికా మరో వైపు తన పాటలకు అనుగుణంగా నృత్యం చేయాలని కోరుకుంటున్నదని చైనా దేశాలు ప్రశ్నిస్తున్నది.ఆంక్షలతో నిమిత్తం లేకుండా రష్యాతో సహా అన్నింటితో తాము సాధారణ ఆర్థిక, వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తామని, తమ హక్కుల్లో జోక్యం చేసుకోవద్దని పదే పదే స్పష్టం చేస్తోంది. తమ మీద రుద్దిన వాణిజ్య, సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై ఆంక్షలను ఎత్తివేయాలని, దక్షిణ సముద్రం, తైవాన్ అంశంలో జోక్యం చేసుకోకూడదని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను పాటించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. వీటి మీద రాజీపడేందుకు అమెరికా పాలకవర్గం సిద్ధంగా ఉందా ?

# మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!




న్యూఢిల్లీ,మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరనో ఐదేళు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామీ లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జిఎస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా-ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగు తున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్‌గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నిలకను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్ఆపలి.

# రిజర్వేషన్ల చుట్టూ రాజకీయం!



న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల సమరంలో మొదటి దఫా పోలింగ్ ముగిసిన తర్వాత ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ ప్రచారశైలి మారిపోయింది. రిజర్వేషన్ల చుట్టూనే రాజకీయం నడుస్తున్నది. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రస్తావించిన 'సామాజిక-ఆర్థిక సర్వే'. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నుంచి ప్రస్తుత ఎన్నికల ప్రచారం వరకు కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట జరగబోయే ప్రక్రియ కులగణనే అని కుండబద్దలు కొడుతున్నారు. అలాగే తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు మరింత కోటా దక్కేలా వారి రిజర్వేషన్లపై ఇప్పుడున్న 50 శాతం పరిమితిని పెంచుతామని కాంగ్రెస్‌లో మ్యానిఫెస్టోలో పెట్టిన సంగతి తెలిసిందే.

### ప్రజల్లోనూ ఆలోచన!

కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని కీలక నేతలు కొన్ని అంశాలను ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తూ.. గతంలో మోదీ తనను గెలిపిస్తే విదేశాల్లో నల్లధనం తెచ్చి ప్రజల బ్యాంకు ఖాతాల్లో తలా 15 లక్షలు వేస్తానని చెప్పారని పేర్కొంటున్నారు. పదేళ్లు గడిచినా ఆ పనిచేకుండా పెద్దనోట్ల రద్దు, ఎన్నికల బాండ్ల పేరు నల్లధనాన్ని తెల్లగా మార్చేందుకు సంపన్నవర్గాలకు సాధనంగా మారిందని ఆరోపిస్తున్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోదీ నల్ల రైతు చట్టాలను తెచ్చారని, దీనికి వ్యతిరేకంగా ఏడాదికి పైగా రైతులు చేసిన పోరాటం, వారి బలాన్ని గుర్తించిన తర్వాత వెనక్కి తీసుకున్నారని గుర్తు చేస్తున్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ తన అనుయాయులకు 16 లక్షల కోట్లు ధారాదత్తం చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.ఈ పైసలతో 25 సార్లు రైతుల రుణమాఫీ చేసే అవకాశం ఉన్నదని చెబుతున్నారు. బీజేపీ హయాంలో గత పదేళ్లలో 90 శాతం జనాభాకు అన్యాయం జరుగుతుండటాన్ని తట్టుకోలేక కులగణన చేయాలనుకుంటున్నట్టు, తద్వారా వాళ్లందరికీ న్యాయం చేయడమే దీని లక్ష్యమని ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ హామీ ఇస్తున్నారు. బీజేపీ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ప్రస్తావిస్తున్న అంశాలను ప్రజలను ఆలోచనలో పడేస్తున్నాయి. అందుకే బీజేపీ ఎన్నికల సమయంలో కచ్చితంగా ప్రవచించే మతం, రామమందిరం, చైనా, పాకిస్తాన్ వంటి భావోద్వేగ అంశాలను గత ఎన్నికల సమయంలో మాదిరిగా సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవడం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### ఓబీసీల కష్టాలు తెలుసంటున్న మోదీ

దీంతో కలవరానికి గురైన కషాయ పార్టీ నేతలు తాము నమ్ముకున్న అంశాల ఓట్లు రాల్చవని ఇప్పుడు మాట మారుస్తున్నారని, రిజర్వేషన్ల అంశాన్ని తెరమీదికి తెస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే ప్రధాని మోదీ రాజస్థాన్ సభలో చేసిన వ్యాఖ్యలనే బీహార్ ఎన్నికల ప్రచారంలోనూ ప్రస్తావించారు. 'ఓబీసీగా వెనుకబడిన తరగతుల కష్టాలు నాకు తెలుసు. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు గండి కొట్టాలని వారు (కాంగ్రెస్) చూస్తారు. నాటి మన్మోహన్ ప్రభుత్వం కూడా ముస్లిం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. రిజర్వేషన్లను ఓటు బ్యాంకు రాజకీయాలకు మళ్లించే ప్రయత్నాన్ని నేను అంగీకరించను.

ఇది మోదీ గ్యారెంటీ. అందుకే కాంగ్రెస్ నేతలు నన్ను బెదిరించాలని విఫల యత్నం చేస్తున్నారు.' అని మోదీ చెబుతున్నారు. జైపూర్‌లో ఆ పార్టీ మరో అగ్రనేత అమిత్ షా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓబీసీ వ్యతిరేకి అన్నారు. వెనుకబడిన వర్గాలకు ఆ పార్టీనే అన్యాయం చేసిందని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించడానికి కృషి చేసిందని, కేంద్రంలోని అన్ని నియామకాల్లో ఓబీసీ వర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని రిజర్వేషన్ చుట్టూ రాజకీయం తిప్పారు.

### మైనార్టీ రిజర్వేషన్లపై

ఇక మత ప్రాతిపదికన కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పిస్తూ ఓబీసీలకు అన్యాయం చేస్తున్నదని మధ్యప్రదేశ్, యూపీ, బీహార్, కర్ణాటక ప్రచారసభల్లో పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లలో నుంచే మైనార్టీలకు ఇస్తారని విమర్శిస్తున్నారు. మత ప్రాతిపదిక ఓట్లు అడుగుతున్నారన్న అభియోగాలపై ఆ పార్టీ బెంగళూరు సౌత అభ్యర్థి తేజస్వీ సూర్యకు ఈసీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జై బజరంగ్‌బలి, ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో హనుమాన్ చాలీసా వంటివి ఏ మత ఓటర్లను ఆకట్టుకోవడానికి చేసినవో చెప్పనక్కరలేదని పరిశీలకులు అంటున్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈడబ్ల్యూఎస్ కోటా తర్వాత ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు జరుగుతున్న నష్టాన్ని సవరించడానికే కాంగ్రెస్ పార్టీ 50 శాతం పరిమితిని పెంచి అందరికీ న్యాయం చేస్తామంటున్నది. నిజానికి ఈడబ్ల్యూఎస్ కోటా తర్వాత గతంలో మండల్ కమిషన్ సిఫార్సుల అమలుపై ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ దాటింది. 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' అని నినదించిన బీజేపీ.. నిజానికి తన పాలనలో కొంతమంది కార్పొరేట్ శక్తులకే మేలు చేసేలా విధాన నిర్ణయాలు తీసుకున్నదని, అందుకే వారి పాలనలో అన్యాయానికి గురైన 90 శాతం మందికి న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది.ఎన్నికలకు ఏడాది ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన కులగణన, రిజర్వేషన్ల పరిమితి పెంపు వంటి అంశాలతో పాటు కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని విమర్శిస్తున్నది. దీనికితోడు బీజేపీ ఆశిస్తున్న 400 సీట్ల సాధ్యమయ్యేలా లేవని మొదటి, రెండు దఫాల పోలింగ్‌తో తేలిపోవడంతో ఈ రిజర్వేషన్ల అంశమూ తమ పార్టీకి మొదటికే మోసం తెచ్చేలా ఉన్నదని, బీజేపీ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నదని, ఓబీసీగా తాను వెనుకబడిన వర్గాలవాడినేనని, వారి కష్టాలు తనకు తెలుసునంటూ మోదీ చెప్పుకునే దాకా పరిస్థితి వచ్చిందని పరిశీలకులు అంటున్నారు.

# ఎండల తీవ్రతతో జనంలోఆందోళన

హైదరాబాద్,తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# కమలంలో కలవరం

న్యూఢిల్లీ, సార్వత్రిక ఎన్నికల్లో తొలి దశ తేడా కొట్టడంతో మతపరమైన అంశాలను తెర మీదకు తెచ్చిన బీజేపీకి రెండో దశలోనూ అడియాసలే మిగిలాయా? పోలింగ్ శాతం తగ్గడం, ప్రత్యేకించి బీజేపీకి పట్టున్న సాక్షిలో మరింత తగ్గడం కమలనాథులను కలవరపాటుకు గురిచేస్తోందా? 2019లో గెలిచిన సీట్లను నిలబెట్టుకోవడం కూడా ఆ పార్టీకి కష్టమేనా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. రెండో దశలో భాగంగా 13 స్థానాల్లో 88 లోక్‌సభ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. ఈ 88 స్థానాల్లో గత ఎన్నికల్లో 63 చోట్ల ఎన్డీయే గెలిచింది. ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ఈసారి బీజేపీకి ఈ స్థానాల్లో భారీగా కోత పడే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. 370 సీట్లు సొంతంగా సాధిస్తామని చెప్తున్న బీజేపీకి రెండో దశ మింగుడు పడకుండా ఉన్నట్టు కనిపిస్తున్నది.

### ఓటింగ్ సరళితో బీజేపీలో కలవరం

మోదీ దేశంలో వేవ్ ఉన్నట్టు బీజేపీ ప్రస్తుతం ప్రచారం చేసుకుంటున్నది. ఏ ఎన్నికల్లో అయినా వేవ్ ఉంటే ఓటింగ్ పెరుగుతుంది. అయితే, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల కంటే ఈసారి ఓటింగ్ శాతం తగ్గింది. 2019లో ఈ 88 సీట్లలో 85 సీట్లలో 69.64 శాతం పోలింగ్ జరగగా ఈసారి 63.5 శాతం మాత్రమే నమోదైంది. ఓటింగ్ శాతం తగ్గడం ఒక అంశమైతే.. బీజేపీకి పట్టున్న ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి వాటిలో మరింత తగ్గడం ఆ పార్టీని కలవరపాటుకు గురి చేసే అంశం. రెండో విడతలో యూపీ 8 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కేవలం 54.85 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. ఇవే స్థానాలకు 2019లో 62 శాతం ఓటింగ్ జరిగింది. బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ఆ పార్టీ నేతలు చెప్తున్న మథురలో గత ఎన్నికలకు ఇప్పటికి ఓటింగ్ 12 శాతం తగ్గింది. ఘజియాబాద్‌లో 6 శాతం తగ్గింది. గత ఎన్నికల్లో ఎన్డీఏ దాదాపుగా క్లీన్‌స్వీప్ చేసిన మహారాష్ట్రలో 59.6(2019లో 63 శాతం), బీహార్‌లో 57 శాతం (2019లో 63 శాతం), రాజస్థాన్‌లో 64.07 శాతం (2029లో 68 శాతం) నమోదైంది. మరోవైపు బీజేపీకి పెద్దగా పట్టులేని కేరళ, ఈశాన్య నివేదికల్లో 70 శాతం పైగా పోలింగ్ నమోదు కావడం బీజేపీ వ్యతిరేక పవనాలకు సూచిక అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### భావోద్వేగాలు పని చేయడం లేదా?

ఓటింగ్ శాతం ఎందుకు తగ్గిందనే అంశానికి సంబంధించి రాజకీయ విశ్లేషకులు పలు కారణాలను చెబుతున్నారు. ముఖ్యంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరేలా చేసే భావోద్వేగ అంశాలేవీ ఈ ఎన్నికల్లో పని చేయడం లేదనేది వారి మాట. ఆ రామమందిర నిర్మాణం, మతపరమైన అంశాలను తెరపైకి తేవడం ద్వారా లబ్ధి పొందాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతున్నట్టు కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల్లో సొంతంగా 303 సీట్లు సాధించిన బీజేపీ ఈసారి 370 సాధిస్తామని చెప్తున్నది. ఇది జరగాలంటే బీజేపీకి చాలా అనుకూలత ఉండాలి. ప్రజలు ఉత్సాహంగా వచ్చి ఓటేయాలి. కానీ, ఓటర్లు ఉత్సాహంగా వచ్చి ఓటేసేందుకు సిద్ధంగా లేరని, పెరిగిన ధరలు, నిరుద్యోగం, 10 ఏండ్ల ప్రభుత్వంపై వ్యతిరేకత కూడా ఓటింగ్ తగ్గడానికి కారణం కావొచ్చని అభిప్రాయపడ్డారు. 102 స్థానాలకు తొలి దఫా పోలింగ్‌లోనూ గత ఎన్నికలతో పోల్చితే దాదాపు నాలుగు శాతం ఓటింగ్ తగ్గింది.

### బీజేపీ సీట్ల సంఖ్య

రెండో దశలో జరిగిన 88 స్థానాల్లో కేరళలోని 20 స్థానాల్లో నాలుగైదు స్థానాలు మినహా ఎక్కడా బీజేపీ కనీస పోటీ ఇచ్చే స్థితిలో కూడా లేదు. ఇక, గత ఎన్నికల్లో భారీగా గెలిచిన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, కర్ణాటక, మహారాష్ట్రలోనూ ఈసారి బీజేపీకి ఎదురుగాలి వీస్తోంది. రైతుల్లో వ్యతిరేకత, నిరుద్యోగ సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వంటి అంశాలు బీజేపీకి ప్రతికూలంగా మారవచ్చు. ఇక, గత ఎన్నికల్లో ప్రతిపక్షాల విచ్ఛిన్నం బీజేపీకి ఈసారి ప్రతిపక్షాలు కొంతవరకు ఐక్యంగా పోరాడుతుండటం, ఎక్కడికక్కడ ప్రాంతీయ పార్టీల జోష్‌లో బీజేపీ అభ్యర్థులు గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. ఇంతకుముందు బీజేపీకి మద్దతుగా నిలిచిన రాజ్‌పుత్‌లు, జాట్లు, మరాఠాలు ఈసారి దూరమయ్యే అంచనాలు ఉన్నాయి. ఈ అన్ని అంశాలు కలిసి బీజేపీ విజయావకాశాలకు గండి కొడుతున్నాయనే అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రెండో దశలో జరిగిన 88 సీట్లలో గత ఎన్నికల్లో గెలిచిన 63 సీట్ల కంటే ఈసారి లెక్క తగ్గే అవకాశం ఉందని అంచనా.

# మోడీ ఏలుబడిలో దేశం శక్తిమంతం

భద్రాద్రి కొత్తగూడెం: మోదీ పాలనలోనే భారత్ శక్తి వంతంగా ఉంటుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం తప్పదన్నారు. గిరిజనుల అభివృద్ధి వికాసం మోదీ పాలన లోనే జరుగుతుందన్నారు. కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామునికి సాష్టాంగ నమస్కారం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెచ్చుమీరిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన అసమర్థ పాలన అని జేపీ నడ్డా విమర్శించారు. ఇండియా కూటమిపై జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ.. లాలు ప్రసాద్ యాదవ్.. డీఎంకే పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభ కోణాల పార్టీ అని.. కుటుంబ పార్టీ అని విమర్శించారు. జన ప్రభంజనం చూస్తే ఖమ్మం గెలిచి తీరుతామన్నారు. అత్యంత కీలకమైన ఎన్నికల సమయం లో దేశ సమగ్రత కోరే ఒకే ఒక్క పార్టీ బీజేపీఅని అన్నారు. మోదీ సెక్యులర్ నేత అని.. ఆయన నాయకత్వంలో పని చేసే అవకాశం వినోద్ రావు, సీతారాం నాయక్‌లకు కల్పించాలని జేపీ నడ్డా అన్నారు.

# కాంగ్రెస్‌కు అభ్యర్థి వెన్నుపోటు

ఇండోర్,లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్‌ను సోమవారంనాడు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ ఉపసంహరణ కోసం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మండోలాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని కలవరపాటుకు గురిచేసింది. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లాల్వానిపై బమ్‌ను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నిలబెట్టింది. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌ను బమ్ ఉపసంహరించున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి బమ్‌ను స్వాగతిస్తున్నామంటూ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ సారథ్యంలో అక్షయ్ బాంత్ బమ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామంటూ ఆయన పోస్ట్ చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, విదిశ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం కాంగ్రెస్ పార్టీకి చురకలు వేశారు. అభ్యర్థులు సైతం పార్టీలో ఇమడలేని పరిస్థితిలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (కాంగ్రెస్)లో ఉందని ఆయన విమర్శించారు. మే 13న ఇండోర్‌తో సహా రాష్ట్రంలోని 7 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న మొదటి, రెండో విడత ఎన్నికలు జరుగగా, తదుపరి రెండు విడతలు మే 7, మే 13న జరుగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంటరీ ప్రాతినిధ్యం ప్రకారం 29 లోక్‌సభ స్థానాలతో మధ్యప్రదేశ్ 6వ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. వీటిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 10 సీట్లు రిజర్వ్ కాగా, తక్కిన 19 అన్-రిజర్వ్‌డ్ సీట్లు.

# ఆత్మరక్షణలో బిజెపి...

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, రిజర్వేషన్లు ఉండబోవని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలతో బిజెపి ఆత్మరక్షణలో పడింది. రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని బిజెపి మార్చబోదని, రిజర్వేషన్లను రద్దు చేయబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవలే చెప్పారు. పార్టీపై ముప్పేట దాడి పెరగడంతో ఆయనతోపాటు పలువురు బిజెపి నేతలు డిఫెన్స్‌లో పడి పదేపదే వివరణలు ఇస్తున్నారు. ఈ నెల 25న 'ది హిందూ' పత్రిక ప్రతినిధితో రాజ్‌నాథ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. 'రిజర్వేషన్లకు స్వస్తి చెప్పే ప్రసక్తే లేదు. రిజర్వేషన్లు అవసరమని నేను గట్టిగా నమ్ముతున్నాను. రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరమున్నదని కూడా మేము ఎప్పుడూ భావించలేదు' అని అన్నారు. ఈ నెల 23న మహారాష్ట్రలోని అకోలాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రిజర్వేషన్లపై పెదవి విప్పాల్సి ఉంది. 'బిజెపి అధికారంలో ఉంటే ఎస్సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లు రద్దు కావు' అని చెప్పారు. రిజర్వేషన్లను రద్దు చేయడం కోసం రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ఆలోచిస్తోందని ఇటీవల వార్తలు వచ్చాయి. పెద్ద ఎత్తున రాజకీయ దుమారం రేగడంతో బిజెపి నాయకులు వరుసగా వివరణలు ఇస్తున్నారు. బిజెపి ఈ ఆలోచన చేయడానికి కొన్ని బలమైన కారణాలే కన్పిస్తున్నాయి. కేవలం అగ్రవర్ణాల ఓట్లతోనే బిజెపి ప్రభుత్వం ఏర్పడలేదు. 2009 నుండి బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి ఒబిసి ఓట్లే కారణం. బిజెపి ఓట్లలో ప్రదర్శన సొంతం చేసుకోవడంలో బిజెపి ఏ విధంగా విజయం సాధిస్తుందో సిఎస్‌డిఎస్‌లు చెబుతున్నాయి.

ఓట్లు రాలవేమోనని

2009 ఎన్నికల్లో ఒబిసి ఓట్లలో బిజెపి 17% వాటాను పొందింది. 2019 నాటికి అది 47%కి పెరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తే ఒబిసి ఓటు బ్యాంకుకు గండి పడుతుంది. అందుకే రిజర్వేషన్లను రద్దు చేసే ఆలోచన ఏదీ లేదని బిజెపి నేతలు ముక్తాయింపు ఇస్తున్నారు.

వివాదానికి ఆద్యుడు ఆయనే

రాజ్యాంగాన్ని మార్చాలంటే 400కి పైగా స్థానాలు పొందాల్సి ఉందని బిజెపి నేతలు నిన్న మొన్నటి వరకూ చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు వారి నుంచి ఆ మాటే రావడం లేదు. అధికారంలోకి వస్తే బిజెపి రద్దు చేస్తుందని విమర్శలు రావడం, ఎస్ సిసి, ఒబిసి మద్దతుదారుల్లో నిరసన వ్యక్తం కావడమే దీనికి కారణం. అసలు ఈ వివాదంకి కారణం ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ వివేక్ దేవ్‌రారు. గత సంవత్సరం ఆగస్టు 14న ఆయన ఓ వార్తాపత్రికలో వ్యాసం రాస్తూ నూతన రాజ్యాంగం ప్రస్తావన తీసుకొచ్చారు. ఒప్పందం చెలరేగడంతో ప్రధాని ఆర్థిక మండలి వివరణ ఇచ్చుకుంది వివాదం. రాజ్యాంగాన్ని మార్చాలన్నది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పింది. జరగాల్సిన నష్టం జరిగింది.

దేవ్రారు బాటలో హెగ్డే

సాక్షాత్తు మోడీ నియమించిన వ్యక్తి రాజ్యాంగాన్ని మార్చాలని సూచించడం వివాదస్పదమైంది. అది కొనసాగుతుండగానే ఈ ఏడాది మార్చి 11న కర్ణాటకకు చెందిన బిజెపి అనంతకుమార్ హెగ్డే ఓ ప్రకటన చేస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికే 400 సీట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు. హెగ్డే సంఘ్‌కు సన్నిహితుడు. అధికారి అయిన దేవ్‌రారుతో పాటు సంఘ్న వ్యక్తి హెగ్డే కూడా రాజ్యాంగాన్ని మార్చాలని అభిప్రాయపడిన నేపథ్యంలో అందుకు బిజెపి ఆమోదముద్ర ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు హెగ్డేకు బిజెపి టిక్కెట్ ఇవ్వలేదు. ఆయన ప్రసంగ వీడియో సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది.

వీరు కూడా...

కాంగ్రెస్ నుంచి ఇటీవలే బిజెపిలోకి ఫిరాయించిన జ్యోతి మీర్ధ ఈ నెల 2వ తేదీన ఓ బహిరంగ సభలో తేనెతుట్టెను మరోసారి కదిల్చారు. రాజ్యాంగంలో మార్పులు చేయాలంటే తమకు భారీ మెజారిటీ అవసరమని ఆమె చెప్పారు. మీర్థాపై కాంగ్రెస్ విమర్శలు సంధించడంతో ఆమె మౌనం వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ నియోజకవర్గం నుండి రెండుసార్లు లోక్‌సభకు నాయకత్వం వహించిన లల్లూ సింగ్ కూడా నూతన రాజ్యాంగంపై మాట్లాడారు. ఆయన అయోధ్య శాసనసభ నియోజకవర్గానికి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాజ్యాంగాన్ని మార్చాలన్నా లేదా నూతన రాజ్యాంగాన్ని రూపొందించాలన్నా మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని లల్లూ సింగ్ అన్నారు. మిల్కీపూర్ శాసనసభ నియోజకవర్గంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. గత రెండు నెలల కాలంలో రాజ్యాంగంపై మాట్లాడిన నాయకుల్లో ఆయన మూడో వారు. రాజ్యాంగంలో ఇప్పటికే అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, వాటిలో ఎలాంటి ప్రమాదము లేదని మీరట్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న అరుణ్ గోవిల్ ఈ నెల 15న చేసిన వ్యాఖ్యకు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. మార్పు అనేది అభివృద్ధికి సూచిక అని, అది తప్పేమీ కాదని కూడా ఆయన చెప్పారు.

ఆది నుంచీ అదే వైఖరి

రాజ్యాంగం పైన, రిజర్వేషన్ల పైన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల ట్రాక్ రికార్డును ఓసారి పరిశీలించాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్లను సమీక్షించాల్సిన అవసరం ఉందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ 2015లో 'పాంచజన్య' పత్రికలో రాసిన వ్యాసంలో అభిప్రాయపడ్డారు.

# వందసార్లు ఒకే అబద్ధం!

న్యూఢిల్లీ : నిజం నిద్రలేచే సరికి అబద్ధం ప్రపంచమంతా చుట్టి వచ్చేస్తుందని నానుడి. ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అది నిజమైపోతుందని జర్మన్ నియంత హిట్లర్ మంత్రి గోబెల్స్ సిద్ధాంతం! నిజం నిద్రలేచేలోపు అబద్ధంతో ప్రపంచ యాత్ర చేయించాలి.. గోబెల్స్ మాటల ప్రకారం ఒకే అబద్ధాన్ని.. ఎందరు ఖండించిన, ఎంత మంది వివరణ ఇచ్చినా.. పట్టించుకోకుండా.. వందసార్లు చెప్పి నిజమని నమ్మింపజేయాలి! ఇప్పుడు ఎన్నికల సభల్లో ప్రత్యేకించి గత వారం రోజుల వ్యవధిలో మోదీ చెబుతున్న మాటలు ఇలానే ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవాలు ప్రపంచం ముందు ఉన్నా.. వాటికి మసిపూసి మారేడు కాయ చేయడమే లక్ష్యంగా సాగిపోతున్నారని అంటున్నారు. రెండు విడుతల ఎన్నికల్లో బీజేపీకి ఆశించినంత ప్రయోజనం దక్కడం లేదని తేలిన తర్వాత అసత్య ప్రచారాలు విశృంఖల స్థాయికి చేరిపోయాయని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. వారం రోజులుగా ప్రధాని మాట తీరు మారిపోయింది. ఈ వారం రోజుల్లో అనేక అబద్ధాలు మోదీ నోటి నుంచి వెలువడ్డాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఒకే అంశంపై పదే పదే అవాస్తవాలు చెబుతున్నారని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఒక అడుగు ముందుకు వేసి.. ప్రజలకు అబద్ధాలు చెప్పే మొదటి ప్రధానిని ఇప్పుడే చూస్తున్నానని వ్యాఖ్యానించారు. మోదీ అసత్యాల ప్రవాహం రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఏప్రిల్ 21 నుంచి మొదలైందని పరిశీలకులు అంటున్నారు. ఆనాటి సభలో ప్రజల సొత్తును కాంగ్రెస్ స్వాధీనం చేసుకుని చొరబాటుదారులకు, అధిక సంతానం కలిగినవారికి పంచేస్తారని ఆరోపణ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనేది ఒకటి ఉంటుంది. ఏ అభ్యర్థి లేదా పార్టీ భిన్న కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషల మధ్య విభేదాలను రెచ్చగొట్టడం కానీ, పరస్పర విద్వేషాన్ని లేదా ఉద్రిక్తతను సృష్టించే వ్యాఖ్యలు చేయరాదని నియమావళి పేర్కొంటున్నది. మోదీ రాజస్థాన్‌లో పై వ్యాఖ్యలు చేసిన అనంతరం మోదీ విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. ఆ ఫిర్యాదు అనంతరం మోదీ ముస్లింల ప్రస్తావన ఆపేశారు.. కానీ ఆ ఒక్కరోజుకు మాత్రమేనని పరిశీలకులు చెబుతున్నారు. మళ్లీ ఏప్రిల్ 23 నుంచి నిరాటంకంగా విద్వేషపూరిత ప్రసంగాలతో అవాస్తవాలను ప్రజల మెదళ్లలో చొప్పించేందుకు తెగ ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. హిందూసమాజంలోని బలహీన వర్గాలను పణంగా పెట్టి.. ఆ సమాజం ప్రయోజనాలు పొందుతున్నదని పరోక్షంగా ముస్లింలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మొత్తంగా గత వారం రోజుల ప్రధాని ప్రసంగాలను గమనిస్తే ప్రతి సందర్భంలో అసత్యాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు మోదీ ప్రయత్నించినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. హిందూ వివాహిత మహిళల తాళిబొట్లు సహా ప్రయివేటు ఆస్తులను సర్వే చేస్తామని, స్వాధీనం చేసుకుని, పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్‌పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని ఏప్రిల్ 21న బాన్స్వారాలో మోదీ చెప్పారు. 'నా తల్లులు, చెల్లెళ్ల వద్ద ఉన్న బంగారు ఆభరణాలు కేవలం అలంకారం కోసం కాదు.. అవి వారి ఆత్మాభిమానం. వారి మంగళసూత్రాలు వారి జీవితాలతో ముడిపడి ఉన్నాయి. మీ (కాంగ్రెస్) మ్యానిఫెస్టోలో వాటిని గుంజుకుంటామని బెదిరిస్తున్నారు' అని మోదీ అన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మహిళల మంగళసూత్రాల మాటే కాదు.. ప్రైవేటు ఆస్తుల స్వాధీనం అనే ప్రస్తావన కూడా లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశ వనరుల్లో మొదటి హక్కు ముస్లింలకే ఉన్నాయని చెప్పాయని మోదీ అన్నారు. నిజానికి ఇది కూడా అవాస్తవమే. 2009లో మన్మోహన్ ప్రధానిగా ఇచ్చిన ఉపన్యాసాన్ని మోదీ వక్రీకరించారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఒక్క మతపరమైన మైనార్టీలనే కాదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల, చిన్నపిల్లలు.. ఇలా అణగారిన అన్ని వర్గాల సమున్నతికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నదని ఆనాడు మన్మోహన్‌సింగ్ చెప్పారని గుర్తు చేస్తున్నారు. ఇక మోదీ చెప్పిన మరో అంశం దేశ ప్రజల సంపదను స్వాధీనం చేసుకుని 'చొరబాటుదారులు', 'అధిక సంతానం ఉన్నవారికి పంచుతారనేది. ఇది ముస్లింలను ఉద్దేశించే చేసిన వ్యాఖ్య అనేది సులభంగానే అర్థం చేసుకోవచ్చు.

ఆస్తులు గుంజుకుంటారని బెదిరింపులు

ప్రైవేటు ఆస్తులను సర్వే చేసి,స్వాధీనం చేసుకుంటామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో బెదిరిస్తున్నదని ఇక్కడ కూడా మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని యువరాజు అని సంబోధిస్తూ.. 'తాము అధికారంలోకి వస్తే మీకు ఎంత ఆదాయం ఉన్నది? మీకు ఎంత ఆస్తులు ఉన్నాయి? ఎన్ని ఇళ్లు ఉన్నాయి? అనేది కనుగుగనేందుకు సర్వే చేస్తామని, వాటిని స్వాధీనం చేసుకుని పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ యువరాజు చెబుతున్నాడు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెప్పేది ఇదే' అన్నారు. నిజానికి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో దీన్ని చెప్పలేదు. ఏప్రిల్ 6వ తేదీన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసిన రాహుల్‌గాంధీ.. 'ఈ దేశాన్ని మేం ఎక్స్‌రే తీస్తాం. ఈ దేశ సంపదలో వారి భాగమెంతో వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, జనరల్ క్యాటగిరీలోని పేదలు, మైనార్టీలు తెలుసుకుంటాయి' అని చెప్పారు. ప్రైవేటు ఆస్తులు స్వాధీనం చేసుకుంటామనిగానీ, వాటిని పునఃపంపిణీ చేస్తామని గానీ రాహుల్ చెప్పలేదు. 'మీ ఊళ్లో మీకు పూర్వీకుల ఇల్లు ఉంటే.. మీరు ఏదన్నా నగరంలో మీ పిల్లల కోసం ఇంటిని కొనుగోలు చేసి ఉంటే వాటిని కూడా కాంగ్రెస్ లాగేసుకుంటుందని అని మోదీ ఆరోపించారు. మీరు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును, పేద మహిళల ఆస్తులను లూటీ చేయాలనుకుంటున్నదని చెప్పారు. పునఃపంపిణీకి సంబంధించి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఒక విషయం చాలా స్పష్టంగా ఉన్నది. దేశంలో ప్రభుత్వ భూమి, భూపరిమితి చట్టం పరిధిలోని మిగులు భూములను పేదలకు పంచే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఒక అథార్టీని నెలకొల్పుతామని



కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో తెలిపింది. నిజానికి భారతదేశంలోని 21 రాష్ట్రాల్లో ఇప్పటికే భూపరిమితి చట్టాలు ఉన్నాయి. దేశ ప్రజలకు భూమి హక్కులు కల్పించాలన్న ఉద్దేశంతో 1960వ దశకంలోనే ఈ చట్టాలు తీసుకువచ్చారు.

సజ్జల డబ్బానూ స్కాన్ చేస్తారని హెచ్చరికలు

రాహుల్ గాంధీ ప్రసంగంలోని ఎక్స్ రే అంశాన్ని ప్రస్తావించిన మోదీ.. 'దానర్థం ఏమిటంటే.. మీరు మీ ఇంట్లో సజ్జలను ఒక డబ్బాలో పెట్టుకుంటే.. దాన్ని కూడా ఎక్స్‌రే తీస్తారు. మీకు అవసరమైన దానికంటే ఎక్కువ సంపద ఉన్నదని తేలితే దానిని స్వాధీనం చేసుకుని, పునఃపంపిణీ చేస్తారు. మీకు రెండు ఇళ్లు ఉంటే.. అది వారి ఎక్స్‌రేలో కనిపిస్తే ఒకటి ప్రభుత్వం తీసేసుకుంటుంది. ఇది మీకు ఆమోద యోగ్యమేనా?' అని ఏప్రిల్ 23న టాక్ సవాయి మాధోపూర్‌లో ప్రశ్నించారు. వాస్తవానికి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కానీ, లేదా ఆ పార్టీ నాయకుల ప్రసంగాల్లో కానీ ప్రజల ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, పునఃపంపిణీ చేస్తుందని ఎక్కడా ప్రస్తావనలే లేవు. ఇదే ఉపన్యాసంలో మరో అసత్యాన్ని చెప్పిన మోదీ.. దేశ వనరులపై ముస్లింలకు తొలి హక్కు ఉన్నదని మన్మోహన్ చెప్పారని పేర్కొన్నారు. మోదీ చెబుతున్న ఉపన్యాసం వీడియో ప్రధాన మంత్రి కార్యాలయంలోని ఆర్కైవ్స్‌లో ఉంటుందని, దానిని పరిశీలించుకోవచ్చని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే అది నిజమైపోతుందనే జర్మన్ నేత గోబెల్స్ సిద్ధాంతాన్ని పాటిస్తూ మోదీ ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. కర్ణాటకలో సైతం మోదీ పలుకులు అసత్యాలేనని అర్థమవుతున్నది. 'ఒకే ఒక్క నోటిఫికేషన్‌తో అన్ని ముస్లిం కమ్యూనిటీలను ఓబీసీ కోటాలో చేర్చారు. ఓబీసీ రిజర్వేషన్లలో ఒక పెద్ద భాగాన్ని తీసి, మతప్రాతిపదికన ఇచ్చేశారు' అని చెప్పారు. వాస్తవానికి 1962లో కర్ణాటకలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం తెగల్లోని కొన్ని కులాలను ఓబీసీ క్యాటగిరీలో చేర్చింది. ఆర్ నాగనగౌడ కమిషన్ సిఫార్సుల మేరకే ఈ నిర్ణయం తీసుకుంది కానీ.. మతప్రాతిపదికన కాదని రాజకీయ పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అన్ని వెనకబడిన కమ్యూనిటీల వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపు అంశానికి ప్రాతిపదికలను సూచించడానికి ఈ ప్యానెల్‌ను నియమించారు. దానికంటే ముందే 1921లో ముస్లిం రిజర్వేషన్లపై ఒక విధానాన్ని అప్పటి మైసూరు మహారాజా ప్రవేశపెట్టారు. 1994లో అప్పటి దేవగౌడ నాయకత్వంలోని ప్రభుత్వం ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అన్ని ముస్లిం తెగలను ఓబీసీ జాబితాలోకి తెచ్చింది. ఆ పని చేసిన జేడీఎస్.. ఇప్పుడు తన ఎన్డీయే కూటమిలోనే ఉన్న సంగతిని మోదీ మర్చిపోయారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముస్లింలను సామాజిక, ఆర్థిక వెనుకబాటు ప్రాతిపదికన ఓబీసీ కోటాలో చేర్చిన 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కర్ణాటక ఒకటి. మరో విచిత్రం ఏమిటంటే.. మోదీ 12 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన గుజరాత్ సైతం ముస్లింలను ఓబీసీ క్యాటగిరీలో చేర్చింది. రెండేళ్ల క్రితం ఏఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుజరాత్‌లో సుమారు 70 ముస్లిం కులాలు రిజర్వేషన్ ప్రతిఫలాలు పొందుతున్నారని కూడా చెప్పుకొన్నారు. అయితే.. కర్ణాటక రిజర్వేషన్లకు సంబంధించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యతిరేకమూ, అంబేద్కర్ ఆదర్శాలకు విరుద్ధమైన కాంగ్రెస్ నిర్ణయాన్ని రద్దు చేసి, దళితులు, ఆదివాసీలకు వారి హక్కులు తిరిగిఇచ్చామని చెప్పుకొన్నారు. నిజానికి 2023 మార్చిలో కర్ణాటక బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు 4 శాతం సబ్‌కోటాను రద్దు చేసినప్పటికీ.. దళితులకు, ఆదివాసీలకు మాత్రం ఆ కోటాను మళ్లించలేదు. దానికి బదులు రాష్ట్రంలో రెండు ప్రధాన కమ్యూనిటీలైన లింగాయతులు, వక్కలిగలకు బదిలీ చేశారు. ఇది లోపభూయిష్టంగా ఉన్నదంటూ సుప్రీంకోర్టు వాటిపై స్టే ఇచ్చింది.

వారసత్వ ఆస్తి పన్ను వేస్తారంటూ మరో ట్విస్టు

ఆ తర్వాత వారసత్వ ఆస్తి పన్ను విధిస్తామని కాంగ్రెస్ చెబుతున్నదంటూ మోదీ కొత్త పల్లవి అందుకున్నారు. మీరుతదనంతర మీ పిల్లలు మీ ఆస్తికి వారసులవుతారని, కానీ.. కాంగ్రెస్ దానిని కూడా గుంజుకుంటుందని ఆరోపించారు. ఒక దశలో ఇందిరాగాంధీ ఆస్తులపై వారసత్వ హక్కు పొందాలనే రాజీవ్‌గాంధీ అప్పటికి ఉన్న వారసత్వ ఆస్తి పన్ను రద్దు చేశారని చెప్పారు. నిజానికి ఇందిరాగాంధీ తాను జీవించి ఉన్న కాలంలోనే తన యావదాస్తిని నెహ్రూ మెమోరియల్ ఫండ్‌కు ఇచ్చేశారు. ఏప్రిల్ 25న మాట్లాడిన మోదీ.. కొత్త ఆరోపణ తెరపైకి తెచ్చారు. ఆర్థిక సర్వే మాత్రమే కాకుండా.. అన్ని సంస్థలను, అన్ని ఆఫీసులను కూడా కాంగ్రెస్ సర్వే చేస్తుందని, అందులో ఒకే బీసీ లేదా దళిత కుటుంబానికి చెందిన ఇద్దరు ఉద్యోగులు ఉంటే వారిలో ఒకరిని తొలగించి, ఆ స్థానంలో దేశ వనరులపై తొలి హక్కు ఉన్నదని చెబుతున్నవారికి ఇచ్చేస్తారని ఆరోపించారు. మొత్తంగా మోదీలో ఓటమి భయం బాగా కనిపిస్తున్నదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అందుకే విద్వేషాలతోపాటు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని చెబుతున్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

సిద్దిపేట, పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలిచడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు. చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు,పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్ల కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

న్యఢిల్లీ,సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ. కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు. తన దృడ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వితంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# సమయంపైనా వివక్షే!..

హైదరాబాద్, ఇప్పటికే తెలంగాణ నిప్పుల కొలిమిని తలపిస్తోంది. గరిష్ఠ స్థాయిలు 45 డిగ్రీలు దాటి దడపుట్టిస్తున్నయి. వచ్చేది అసలే మే నెల!. ఎండలు ఎట్లుంటయో ఊహించుకుంటేనే వెన్నులో వణుకు పుడుతోంది. ఈ తరుణంలో ఎండలు మండే మే నెల మధ్యలో జరిగే లోక్‌సభ పోలింగ్ కోసం ప్రజలకు వెసులుబాటు ఇవ్వాల్సింది పోయి, తెలంగాణపై కేంద్ర ఎన్నికల సంఘం వివక్ష చూపుతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈశాన్య ప్రదర్శనలు అన్ని చూపుల్లో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయం ఇవ్వగా, తెలంగాణలో మాత్రం మే 13న సాయంత్రం 5 గంటల వరకు సమయమిచ్చింది. మిట్టమధ్యాహ్నం పోలింగ్ మందకొడిగా ఉంటుందని, సాయంత్రం సమయం కేటాయిస్తేనే ఓటర్ల కేంద్రాలకు వస్తారని, ఈసీ నిర్ణయంతో రాష్ట్రంలో ఓటింగ్ శాతం తగ్గుదల ప్రమాదముందని అటు రాజకీయ పార్టీలు, ఇటు అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అన్ని ప్రదర్శనల మాదిరిగా ఇక్కడా సాయంత్రం 6 గంటల వరకు సమయం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

ఇప్పటికే రెడ్ అలర్ట్

రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు రావొద్దని స్పష్టంగా చెబుతున్నది. ఉదయం 7 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలై మధ్యాహ్నం వరకు ముచ్చెమటలు పట్టిస్తున్నది. ఏప్రిల్‌లోనే ఇంత తీవ్రత ఉంటే మేలో ఎలా ఉంటుందోననే ఆందోళన రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లో నెలకొన్నది. ఉదయం ప్రచారానికి ప్రజలు ముందుకురాకపోవడం వల్లే సాయంత్రం వేళలామని, ఇక పగలు జరిగే పోలింగ్ ఓటర్లు ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. ఓటర్లకు సహకరించి పోలింగ్ శాతాన్ని పెంచాల్సిన ఎన్నికల సంఘం, ఇలాంటి నిర్ణయం తీసుకున్న తెలంగాణపై వివక్షనని ఆరోపిస్తున్నారు.

అసలే పట్టణవాసులు!

తెలంగాణలో పట్టణాలు ఎక్కువ. ఇక్కడి పట్టణవాసులు ఓటేసేందుకు ముందుకు రారనే అపవాదు కూడా ఉంది. ఇక మిట్ట మధ్యాహ్నం పట్టణాల్లో పోలింగ్ సరళి ఎలా ఉంటుందో చెప్పనవసరం లేదు. 2019లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదైన పార్లమెంట్ నియోజకవర్గాలు చూస్తే మన రాష్ట్రం నుంచే నాలుగు హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల ఉన్నాయి.

ఇక్కడ సమయం పెంచాల్సిందే

సాయంత్రం 5 గంటలు దాటితేగాని, కొంత ఎండ తీవ్రత తగ్గడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో 5 గంటల వరకు సమయం ఇస్తే ఓటేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతారు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం వెళ్లాల్సిన వారు అసలే ముందుకురారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విచారణ ఈసీ పునఃసమీక్షించుకొని మిగిలిన సమీక్షించుకొని తెలంగాణలోనూ ఆరు గంటల వరకు ఓటేసేందుకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది.

నక్సల్స్ ప్రభావన్న ఛత్తీస్‌గఢ్‌లోనూ సాయంత్రం 6 వరకు

ప్రస్తుతం నక్సల్ ప్రభావం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా ఛత్తీస్‌గఢ్ గుర్తింపు పొందింది. అలాంటి ప్రాంతంలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్‌కు సమయం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ 6 గంటల వరకు అనుమతినిచ్చింది. తెలంగాణ చుట్టు పక్కల అన్ని వివరాల్లోనూ 6 గంటల వరకు సమయాన్ని తెలంగాణలో 5 గంటలకే ముగించడంపై పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

# మోడీని పోటీ చేయకుండా చేయాలి

న్యూఢిల్లీ,ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తి సచిన్ దత్తా ఆయన వినతిని కొట్టివేశారు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను 'చొరబాటుదారులు' అనడానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. 'తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కలేసి, సంపద సమాచారాన్ని సేకరించి, దానిని పున:పంపిణీ చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది. వారు ఎవరికి పున:పంపిణీ చేస్తారు? ఇదివరలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ సంపదపై ముస్లింలదే ప్రధాన హక్కు అని అన్నారు' అని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'మీ కష్టార్జితం చొరబాటుదారులకు పోవాలా? దానిని మీరు ఆమోదిస్తారా?' అని కూడా మోడీ ప్రసంగంలో ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల సంఘం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. స్టార్ ప్రచారకులు తమ ప్రసంగంలో

# ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు



హైదరాబాద్,ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

# ప్రాంతీయ పార్టీల మనుగడపై బిజెపి దెబ్బ



న్యూఢిల్లీ,ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# ఎపిలో త్రిముఖ పోరు..గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్



అమరావతి,ఎపిలో కేవలం టిడిపి, జనసేన,బిజెపిలు కలసి పొత్తులు పెట్టుకోవడం, షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకోవడంతొ ఎవరు ఎవరిని దెబ్బకొడతారన్న ఆందోళన కలుగుతోంది. అధికార వైసిపి గుంభనంగా ఉన్నా..షర్మిల రాకతో ఆ పార్టీనూ కొంద ఆందోళన కనిపిస్తోంది. ఎందుకంటే షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో త్రిము పోటీ అనివార్యం అయ్యింది. కాంగ్రెస్, వైకాపా, ఎన్‌డిఎ కూటమిలు పోటీ పడబోతున్నాయి. కమ్యూనిస్టుల మద్దుత కారణంగా కాంగ్రెస్ కూడా గట్టి పోటీని ఇస్తోంది. ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. పార్లమెంటులో కొన్నయినా సీట్లు గెలవాలన్నది ఆ పార్టీ లక్ష్యంగా ఉంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావించింది. ఈ క్రమంలో సీట్ల కోసం క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు కారణంగా కొన్ని ఎంపి సీట్లు సాధించవచ్చని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. ఇప్పటినుంచే 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ లెక్కలు వేసుకుంటోంది.

# రాజ్యాంగానికి అత్యంత ప్రమాదకారి మోదీ



వరంగల్ : రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకారి ప్రధాని నరేంద్రమోదీ అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. హంటర్ రోడ్ లో సోమవారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ ఈడీ, సీబీఐ, ఐటి, జ్యుడీషియరీ లాంటి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తన మాట వినని ఇతర పార్టీల నాయకులను మోదీ జైలుకు పంపిస్తున్నాడని అన్నారు. మరోవైపు మోదీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక నేరగాళ్లు పెరిగిపోయారని, 2014 నుండి పదేళ్ల కాలంలో 29 మంది ఆర్థిక నేరగాళ్లు పది లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారని అన్నారు. ఈ ఆర్థిక నేరగాళ్లలో ముస్లింలు ఎవరూ లేరని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ హెూల్ సేల్ గా అమ్మకానికి పెట్టాడని, మోడీ హయాంలో అంబానీ, ఆదానీ ప్రపంచ కుబేరులుగా మారారని అన్నారు. కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు మిగలవని మాట్లాడే హక్కు మోదీకి లేదని, తన భార్య మంగళ సూత్రాలనే గౌరవించని మోదీకి ఇతరుల గురించి ఎందుకని ప్రశ్నించారు.

**కెసిఆర్ మోదీకి చీకటి ఒప్పందం**

మోదీ తో చీకటి దోస్తానా వల్లనే రాష్ట్రంలో కేసీఆర్ ఓడిపోయారని, కమ్యూనిస్టులను దూరం పెట్టి కేసీఆర్ ప్రజలకు దూరం అయ్యారని అన్నారు. కేసీఆర్ నయవంచకుడని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల తరువాత బీజేపీ లో చేరతారని తలకాయ ఉన్న వారెవరూ మాట్లాడరని అన్నారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తే ఆత్మహత్యా సదృశ్యమే అవుతుందని చెప్పారు. కేసీఆర్ విశ్వాస ఘాతకానికి నిదర్శనం అని,కమ్యూనిస్టులను మోసం చేసిన కేసీఆర్ ఇక లేవలేడని చెప్పారు. గతంలో సీపీఐకి ఉన్న ఒక్క ఎమ్మెల్యేనూ లాక్కున్నాడని, మునుగోడు ఉప ఎన్నికలలో తాము మద్దతు ఇచ్చినా మోసం చేశారని విమర్శించారు.

**అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్లే నిలబడ్డా**

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మహిళ గా 40 ఏళ్ల తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే పోటీ చేసే అవకాశం వచ్చిందని కాంగ్రెస్ లోకసభ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మోదీ మారుస్తామని అంటున్నారని, అందుకే బీజేపీ అధికారంలోకి రావద్దని అన్నారు. కేయూలో నిన్న జరిగిన మేధావులు రచయితల సభపై మతోన్మాద శక్తులు దాడి చేశారని, రేపు మళ్లీ అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి అంతటా ఎదురవుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, బి. విజయ సారథి, టి.వెంకట్రాములు,టి.విశ్వేశ్వర రావు, జిల్లాల కార్యదర్శులు సి హెచ్ రాజారెడ్డి, కె. రాజ్ కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్ ,మండ సదాలక్ష్మి,ఎన్.అశోక్ స్టాలిన్, బీఆర్ లెనిన్, పి. సుగుణమ్మ, షేక్ బాష్ మియా, మద్దెల ఎల్లేష్, పనాస ప్రసాద్, బుస్సా రవీందర్ దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్‌లో భారీగా హిమపాతం..వర్షాలతో వరదల భయం



శ్రీనగర్,ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతోపాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్-లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో వరద ముప్పు ప్రమాదం లేదని కాశ్మీర్‌లోని నీటిపారుదల, వరద నియంత్రణ (ఐ అండ్ ఎఫ్‌సి) విభాగం ప్రజలకు హామీ ఇచ్చింది. వాతావరణ పరిస్థితిని తమ డిపార్ట్‌మెంట్ చురుకుగా పర్యవేక్షిస్తున్నదని, ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. జీలం నది, ఇతర నీటి వనరులలో నీటి మట్టాన్ని గంట ప్రాతిపదికన అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.జీలం నది, చుట్టుపక్కల నివసించే ప్రజలు, పర్యాటకులకు శ్రీనగర్ పరిపాలన అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో వరద నియంత్రణ గది ద్వారా జారీ చేయబడిన ఫోన్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. ప్రతికూల వాతావరణం, హిమపాతం హెచ్చరిక కారణంగా కుప్వారాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. విద్యార్థుల భద్రత దఅష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అయితే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మాత్రం డ్యూటీలో ఉంటారు. ÷ాంబన్-గుల్ రహదారిపై ల్యాండ్ స్లైడ్లు నిరంతరం జరుగుతున్నాయి. అనేక కిలోమీటర్ల మేర భూమి కుంగిపోయింది. రాంబన్‌కు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెర్నోట్ గ్రామంలో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ల్యాండ్ స్లైడ్ తరువాత స్థానిక పరిపాలనఅధికారులు చాలా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే ఈ ప్రాంతంలో వర్షాల కారణంగా, పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంది. సంఘటన తర్వాత ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 60 వేల మందికి పైగా ప్రధాన నగరంతో సంబంధాలు కోల్పోయారు. ఇళ్లకు పగుళ్లు రావడంతో ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భూమి కుంగిపోవడంతో పంటలు కూడా దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. భూమి క్షీణించడం వల్ల, గూల్, రాంబన్ మధ్య రహదారి కనెక్టివిటీ పోయింది. 16 ఇళ్లు ధ్వంసమయ్యాయి. జమ్మూ యూనివర్సిటీలోని జియాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రకారం, రాంబన్ జిల్లాలోని పర్నోట్ గ్రామంలో భూమి కుంగిపోవడానికి, పగుళ్లు రావడానికి కారణం చీనాబ్ నదిలో జరుగుతున్న టెక్టోనిక్ కదలిక కావచ్చు అని వాతావరణ శాఖా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంటే భూమి ఉపరితలం కింద అల్లకల్లోలం కావచ్చని చెబుతున్నారు.

# కాంగ్రెస్ ద్రోహంపై 4న దీక్ష: మందకృష్ణ

హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్ష చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇవాళ మంద కృష్ణ మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు మాదిగలు ప్రధాన పాత్ర పోషించారు అని మంద కృష్ణ తెలిపారు. తన గెలుపునకు మాదిగలు సహకారం అందించారని స్వయంగా రేవంత్ చెప్పారు. రేవంత్ రెడ్డి వల్ల మోత్కుపల్లి నర్సింహులకు తీవ్ర అవమానం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ నుంచి మాదిగలకు ప్రాధాన్యం లేకుండా పోతుంది. మాలలతో కుమ్మక్కై మాదిగలకు రేవంత్ అన్యాయం చేస్తుండు. కడియం కులం గురించి విచారణ జరపాలని గతంలో రేవంత్ అన్నాడు. వరంగల్‌లో ఎంతో మంది మాదిగ జాతి నాయకులు ఉండగా, కడియం కావ్యకు టికెట్ ఎందుకు ఇచ్చారు..? తెలంగాణలో ఉండే మాదిగలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీపై నిరసన తెలపాలి. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్షకు పిలుపునిస్తున్నాం. రేవంత్ రెడ్డి రాజకీయ మూల్యం చెల్లించుకొక తప్పదు అని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

# కేయూ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్, నల్లరిబ్బన్లతో నిరసన...

వరంగల్ : కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం కవులు రచయితలు కళాకారులపై ఎబివిపి చేసిన అరాచకపు భౌతిక దాడిని వామపక్ష ,బహుజన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులను ఖండిస్తూ సోమవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ చేత బట్టి, మూతికి నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా భావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కుల పై జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు.యూనివర్సిటీలో వివిధ విభిన్న దేశంలో కలిసిమెలిసి జీవిస్తున్న వివిధ వర్గాల ప్రజల మధ్య లౌకిక, ప్రజాస్వామిక వాతావరణాన్ని దెబ్బతీయటమే ధ్యేయంగా ఎబివిపి, ఆర్ఎస్ఎస్ సంస్థలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, పౌరుల ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉ



పాధ్యక్షులు కేయూ రీసర్చ్ స్కాలర్ బి.నరసింహారావు, ఏ.ఐ.ఎస్.ఎఫ్. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, యు.ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్,పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీనా సుల్తాన్ , వివిధ వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, చరణ్, మహేష్, వంశీ, హరీష్, గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com